క్లుప్తంగా

నేడు వెదురుపాకలో గడప గడపకూ..

రాయవరం: మండలంలోని వెదురుపాక గ్రామంలో బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా హాజరయ్యే కార్యక్రమానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులు అధికారులు హాజరవుతారని తెలిపారు.

రైతు సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం



కాలువ పూడికతీత పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: రైతు సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సాగు సాఫీగా జరిగేందుకు తోడ్పాటును అందిస్తున్నామని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. పట్టణంలోని రామచంద్రుడు పంట కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. సాగు నీటికి ఇబ్బంది లేకుండా పూడికతీత పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిలర్ మెండు బాపిరాజు, జంగం కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మేకా శ్రీనివాస్, దూలం చక్రవర్తి, సిద్దిరెడ్డి రామకృష్ణ, గండి కొండయ్య పాల్గొన్నారు.

కేశవరంలో ఇండియన్ క్రిస్టియన్ డే



కేశవరంలో క్రైస్తవ దినోత్సవ వేడుకల్లో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు

మండపేట: మండలంలోని కేశవరంలో భారతీయ క్రైస్తవ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని క్రీస్తు సేవకుల ప్రార్థన సహవాస సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామంలోని క్రైస్తవులు పాల్గొన్నారు. ఏసుక్రీస్తు వారి సత్య సువార్తను బోధిస్తూ, స్తుతి గీతాలు ఆలపిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ శాంతికై ప్రార్థనలు చేశారు. పలు చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

వల్లూరు జెడ్పీ హైస్కూల్లో ఎంపీడీవో తనిఖీ



వల్లూరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న ఎంపీడీఓ

కపిలేశ్వరపురం: వల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలను ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఎంఈఓ కె.తాతారావుతో కలిసి సిబ్బంది హాజరు, మధ్యాహ్న భోజనం తయారీ, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యా సంవత్సరం విజయవంతానికి ఉపాధ్యాయులంతా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి హెచ్‌ఎం సూర్యచంద్రరావు, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, మేకా సత్యనారాయణ ఉన్నారు.

రంగా ఆశయ సాధనకు కృషి చేయాలి

ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి

కపిలేశ్వరపురం: పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాల కోసం కృషి చేసిన రంగా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. టేకి గ్రామంలో ఏర్పాటు చేసిన రంగా నిలువెత్తు విగ్రహాన్ని ఎమ్మెల్సీ తోట చేతుల మీదుగా ఆవిష్కరించారు. అంగర గాంధీ సెంటర్‌లో అంగర, పడమరఖండ్రిక గ్రామాల రంగా అభిమానులు నిర్వహించి జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ తోట కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ జీవితాలను త్యాగం చేసిన వారి ఆశయాలు గొప్పవన్నారు. ఆయా గ్రామాల ప్రజలు కులాలకు అతీతంగా హాజరై రంగాకు నివాళి అర్పించారు. కపిలేశ్వరపురం, కోరుమిల్లి తదితర గ్రామాల్లో జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, రంగా అభిమానులు, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు, ఏడిదలలో..

మండపేట: ఏడిద గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలోరంగా జయంతిని నిర్వహించారు. సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరిబాబు రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే మండపేట బైపాస్ రోడ్డులోని రంగా సెంటర్ వద్ద రంగా మిత్ర మండలి అధ్యక్షుడు పడాల సతీష్ ఆధ్వర్యంలో రంగా జయంతి నిర్వహించారు.



ద్రాక్షారామలో రంగా విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి వేణు, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి తదితరులు

సోమేశ్వరంలో ..

రాయవరం: వంగవీటి మోహన్ రంగా జయంతిని స్థానిక బస్టాండ్ సెంటర్లోని రంగా విగ్రహం వద్ద కాపు సంఘం మండలశాఖ అధ్యక్షుడు నున్న వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ ఆరిఫ్, సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గరగ వెంకటేశ్వరరావు, స్థానిక కాపు నేతలు గరగ శ్రీనివాసరావు, గరగ నానాజీ, శాకా చంద్రభగవాన్ తదితరులు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాపు నేతలు శాకా నాగేంద్ర, శాకా చిన్న బాబ్జీ, పడాల రాజు, ధూళిపూడి వీరబాబు, తుమ్మా సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో వంగవీటి మోహనరంగా జయంతిని అభిమానులు ఘనంగా నిర్వహించారు. ద్రాక్షారామలో రంగా విగ్రహం వద్ద శాకా భద్రరావు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రామచంద్రపురం మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ శాకా బాబీ, సర్పంచ్‌లు పెమ్మిరెడ్డి దొరబాబు, అనిశెట్టి రామకృష్ణ, యల్లమిల్లి సతీష్‌కుమారి, ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, పెంటపాటి శ్రీను, కంచుమర్తి బాబూరావులు తదితరులు రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

25 మంది యువకుల రక్తదానం

రంగా జయంతిని పురస్కరించుకుని అన్నాయిపేటలో రంగా విగ్రహం వద్ద సంఘ సేవకుడు కంచర్ల చక్రధరరావు(చక్రి) ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కాకినాడ జీజీహెచ్ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధులు వచ్చి రక్తం సేకరించారు. రంగా అభిమానులు 25 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శాకా చంద్రశేఖర సూర్యప్రకాశ్(బాబీ), ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, పెమ్మిరెడ్డి మురళీకృష్ణ, రాజేష్, అంజి, రామకృష్ణ, చల్లా బుజ్జి, ముప్పనపల్లి గణేష్ పాల్గొన్నారు.

కె.గంగవరం: మండలంలోని సత్యవాడ, సుందరపల్లి, కె.గంగవరం గ్రామాల్లో మంగళవారం రంగా జయంతిని ఘనంగా నిర్వహించారు. సత్యవాడలో బండారు వీరభద్రరావు, సలాది ప్రకాష్, సలాది రామకృష్ణ తదితరులు రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కె.గంగవరంలో యూత్ సభ్యులు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు.

కాజులూరు: దివంగత నేత రంగా ఆశయ సాధనకు నేటి తరం నాయకులు పాటుపడాలని కాజులూరు తెలగాకాపు సంఘం నిర్వాహకుడు వంగా శ్రీనివాస్ అన్నారు. కాజులూరు ఎంపీపీ కార్యాలయం ఎదుట ఆయన విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యాళ్ళ సూర్యప్రకాశ్, స్థానిక పీఏసీఎస్ మాజీ చైర్మన్ యాళ్ళ వెంకటరమణ, సర్పంచ్ దండంగి సరోజని, మండల గ్రామాలకు చెందిన పలువురు కాపు సామాజికవర్గ నాయకులు పాల్గొన్నారు.



అన్నాయిపేటలో రక్తదానం చేస్తున్న యువకులు



అంగర గాంధీ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ తోట



ఏడిదలో రంగాకు నివాళులర్పిస్తున్న సర్పంచ్ ఆశీర్వాదం తదితరులు



సోమేశ్వరంలో రంగాకు నివాళులు

ఘనంగా రోశయ్య జయంతి



కాజులూరులో రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు

కాజులూరు: గ్రామంలో మంగళవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని స్థానికులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీ జ్యూయలర్స్ ఆవరణలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వరదా శేషారావు, కార్యదర్శి బలభద్రుని మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పుట్టినరోజు కేక్ కట్ చేసి పంచారు.

మాజీ సీఎం రోశయ్యకు నివాళి

కపిలేశ్వరపురం: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు అంగర గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘన నివాళి అర్పించారు. ఆయన జయంతిని పురష్కరించుకుని స్థానిక కన్యకాపరమేశ్వరి సత్రంలో స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ రాజకీయ, సామాజిక, సేవా రంగాల్లో రోశయ్య సేవలు విశేషమైనవన్నారు.



రోశయ్యకు నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

పేదల అభ్యున్నతే ధ్యేయంగా పాలన

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- మండపేట 19వ వార్డులో గడప గడపకూ..

మండపేట: పేదల అభ్యున్నతే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ వేగుళ్ల నారయ్య అధ్యక్షతన చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజుబాబు తదితరులతో కలిసి స్థానిక 19వ వార్డులో ఎమ్మెల్సీ తోట పర్యటించారు. ఇంటింటికి వెళ్లి మూడేళ్ల ప్రభుత్వ ప్రగతిని ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా?, ఏమైనా సమస్యలు ఉన్నాయా? అంటూ స్థానికుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఆయన దృష్టికి తెచ్చిన ఆయా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌కు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, విప్ పోతంశెట్టి ప్రసాద్, పార్టీ అర్బన్ కన్వీనర్ పోతంశెట్టి ప్రసాద్, సొసైటీ చైర్మన్ కుక్కల రామారావు, అర్బన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, పార్టీ నాయకులు మేకా శ్రీనివాస్, కోనాల చంద్రబోస్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

జగనన్న పథకాలు దేశానికే ఆదర్శం

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- చేదువాడ గడప గడపకూ

కాజులూరు: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని పలు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. చేదువాడలో మంగళవారం సర్పంచ్ గంజా దేవి ఆధ్వర్యంలో మంత్రి వేణు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వలంటీర్లు, పార్టీ కార్యకర్తలతో ఇంటింటికీ వెళ్లి జగనన్న పథకాల ద్వారా ఏ కుటుంబానికి ఎంతెంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ ప్రభుత్వ పథకాలు వారు మరింత సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించారు. మంత్రి వేణు మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకూ లబ్ధిదారులకు ఏటా పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ పోతున్నారన్నారు. ఇందులో భాగంగా ప్రారంభంలో రూ.2000 ఉన్న పింఛన్ ఈ ఏడాది రూ.2750కి పెరిగిందన్నారు. గత చంద్రబాబు పాలనలో నెలకు రూ.490 కోట్ల పింఛను రూపేణా పంపిణీ చేయగా ప్రస్తుతం రూ.21,180 కోట్లు నెల, నెలా పంపిణీ చేస్తున్నారన్నారు. ఒక్క కాజులూరు మండలంలోనే 10,199 మందికి రూ.2 కోట్ల 76 లక్షల 71750 రూపాయలు ప్రతి నెలా లబ్ధిదారులకు పంపిణీ జరుగుతుందన్నారు. ఇంతపెద్ద మొత్తంలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పటుపడే జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మరోమారు అధికారంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాత భారతి, జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, మండల పార్టీ బీసీ సెల్ కన్వీనర్ గుబ్బల ఏసురాజు, పార్టీ నాయకులు పోతురాజు బాబురావు, యాళ్ల సత్తిబాబు, రేమళ్ళ చిట్టియ్యదొర, టేకుమూడి దుర్గారావు, నల్లమిల్లి ఈశ్వర్రెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



చేదువాడలో లబ్ధిదారులకు పథకాల లబ్ధిని వివరిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

అభివృద్ధి చేస్తుంటే వంకలు పెడతారా?

- నాకు ప్రజాఅవసరాలే ముఖ్యం
- మండల సమావేశంలో ఎమ్మెల్సీ తోట

మండపేట: నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కోడిగుడ్డుపై ఈకలు లాగే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండిపడ్డారు. ప్రజాప్రయోజనాలే తనకు ముఖ్యమని అవసరమైతే ఆ సమయానికి నిబంధనలు పక్కనపెట్టి ప్రజా అవసరానికి అనుగుణంగా పనిచేస్తానన్నారు. మండపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది.

వివిధ శాఖలపై సమీక్ష

మండలంలో విద్య, వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరుపై సమావేశంలో సభ్యులు చర్చించారు. తొలుత ఎంపీడీఓ ఐ.రాజు మాట్లాడుతూ అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలో విజయవంతానికి సభ్యులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణంలో మండపేట జిల్లాలో మొదటి స్థానంలో ఉందన్నారు. జగనన్న భూహక్కు సర్వే పనులు మండలంలో దాదాపు పూర్తికావచ్చాయని వివరించారు. పంట కాలువలు పూడికతో నిండి ఉండటంతో సాగునీటికి ఇబ్బంది ఎదురవుతోందని ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇరిగేషన్ ఏఈ ఆజీజ్ మాట్లాడుతూ పూడికతీత పనులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు మాట్లాడుతూ దమ్ము ట్రాక్టర్లతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరిగే దమ్ము ట్రాక్టర్లను సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావులను తొలుత సభ్యులు సత్కరించారు.

పొట్టి శ్రీరాములు విగ్రహం ఆవిష్కరణ

ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఎమ్మెల్సీ తోట ఆవిష్కరించారు. అలాగే నూతనంగా నిర్మించిన వీడియో కాన్ఫరెన్స్ హాలును ఆయన ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కుడిపూడి భవాని, మండల పరిపాలన అధికారి వీఎన్ ప్రసాద్, జేఈ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిల్లా వీరబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రాయవరం: అర్హులందరికీ పక్కాగా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణలు సూచించారు. మండలంలోని కురకాళ్లపల్లి, వెదురుపాక గ్రామాల్లో సర్పంచులు పిల్లి శారద, మల్లిడి పెద్దబ్బాయ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే ప్రభుత్వ పథకాల లబ్ధిని అందజేస్తుందన్నారు. అనంతరం అర్హులైన వారికి కుల, నివాస, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, వివాహ ధృవీకరణ, బియ్యం కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు పితాని ప్రసాద్, దంతుర్తి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ వాసంశెట్టి వెంకటలక్ష్మి, దేవస్థానం చైర్మన్లు తాడి బులివెంకటరెడ్డి, టేకుమూడి రాంబాబు, మాజీ ఎంపీపీ రాయుడు సత్యనారాయణ, ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుధారాణి, హౌసింగ్ ఏఈ కె.శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి దుర్గారావు అన్నారు. నేలటూరులో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కుక్కల వీరన్న అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు రుద్రాక్షుల వీరగౌరీ కుమారి, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ కొమరం సూర్యారావు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. 307 మందికి 1బీ, 306 మందికి కంప్యూటరైజ్డ్ అడంగల్, 289 మందికి కుల ధ్రువీకరణ పత్రాలు, 271 మందికి ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 50 మందికి ఆధార్-మొబైల్ అనుసంధాన సేవలు, 10 మందికి పంట సాగు హక్కు కార్డులు ఇలా గ్రామంలో మొత్తం 1,239 మందికి సేవలందించారన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనక్కాయల దొరబాబు, కార్యదర్శి రామకృష్ణ, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.



కురకాళ్లపల్లిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ తదితరులు



నేలటూరు గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రామకృష్ణారెడ్డి

చిరస్మరణీయుడు అల్లూరి



అల్లూరికి నివాళులర్పిస్తున్న క్షత్రియ సేవా సమితి నాయకులు



రాయవరంలో అల్లూరి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటరమణ తదితరులు

మండపేట: బ్రిటిష్ అధికారులను గడగడలాడించి దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని ద్వారపూడి సొసైటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దంతులూరి శ్రీరామవర్మ అన్నారు. ద్వారపూడిలో మంగళవారం గ్రామానికి చెందిన క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులు, బాలింతలు, గర్భిణులు పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. సంఘ నాయకులు గూడూరి సుబ్బరాజు, దాట్ల కృష్ణంరాజు, చేకూరి రమేష్‌రాజు, వేటుకూరి సూర్యనారాయణరాజు, బుద్దంరాజు నీలాద్రిరాజు, అడ్డల సురేష్‌రాజు, గణపతిరాజు రంగరాజు, ఉప్పలపాటి సూర్యనారాయణరాజు, గణపతిరాజు భాస్కరరాజు, చింతలపాటి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాయవరం: అల్లూరి సీతారామరాజు పోరాట పటిమకు స్ఫూర్తి ప్రదాత అని ఎంపీపీ నౌడు వెంకటరమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటరమణ, వి.సావరం ఉప సర్పంచ్ వెలగల సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి, ఎంఈవో-2 వై.సూర్యనారాయణ, కార్యాలయ సిబ్బంది అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కపిలేశ్వరపురం: నేటి ఆధునిక యువతకు స్వాతంత్య్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జీవితం ఆదర్శప్రాయమని ఆయన జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న వక్తలన్నారు. పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ కొమరం సూర్యారావు, కార్యాలయ ఏఓ ప్రకాష్, పలు శాఖల అధికారులు అల్లూరికి నివాళులర్పించారు. అంగర సినిమా థియేటర్ సెంటర్, హైస్కూల్ ఏరియా, కపిలేశ్వరపురంలలోని అల్లూరి విగ్రహాల వద్ద ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో విడివిడిగా కార్యక్రమాలు నిర్వహించారు.

అల్లూరికి ఘన నివాళి

రామచంద్రపురం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచారపౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన దేశభక్తిని మంత్రి వేణు కొనియాడారు. మంత్రి తనయుడు నరేన్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పార్టీ పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, నేతలు పెంటపాటి శ్రీను, కంచుమర్తి బాబూరావు, దంగేటి గౌరీశంకర్, చెల్లుబోయిన ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో..



అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి వేణు

కె.గంగవరం: మన్యం వీరుడు అల్లూరి చిరస్మరణీయుడని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. మండల కేంద్రమైన కె.గంగవరంలో గల ఎంపీడీఓ కార్యాలయం వద్ద మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి ఆమెతో పాటు ఎంపీడీఓ కార్యాలయ, ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ నాయకులు పంపన సుబ్బారావు, ఎంపీడీఓ ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి దేశ భక్తి ఆదర్శం కావాలి

రామచంద్రపురం: అల్లూరి సీతారామరాజు దేశభక్తిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని అబ్దుల్ కలాం సేవాదళ్ సంస్థ అధ్యక్షుడు మహ్మద్ బాబ్జి అన్నారు. సేవాదళ్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బ్రాడీపేటలో అల్లూరి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు అల్లూరి దేశభక్తిని వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు.

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ లక్ష్యం

మండపేట: పట్టణంలో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరిచే లక్ష్యంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. అందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు పర్యటనల్లో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, 28వ వార్డు కౌన్సిలర్ మొండి భవాని తదితరులతో కలసి వార్డులో పర్యటించారు. పారిశుధ్య నిర్వహణపై ఆమె ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లావణ్యకు ఆదేశాలిచ్చారు. అనంతరం చైర్‌పర్సన్ దుర్గారాణి మాట్లాడుతూ వర్షాకాలం ప్రవేశించిన దృష్ట్యా పారిశుధ్య లోపం వల్ల వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు డ్రైన్లు, ఖాళీ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయరాదని, శానిటేషన్ వర్కర్లకు మాత్రమే అందజేయాలని సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, షేక్, జంగమ కార్పొరేషన్ డైరెక్టర్లు అలీఖాన్‌బాబా, మీగడ శ్రీనివాసరావు, అర్బన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, కౌన్సిలర్లు శెట్టి కళ్యాణి, అమలదాసు లక్ష్మి, నీలం దుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



28వ వార్డులో ఓ మహిళతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ దుర్గారాణి

పురంధీశ్వరి నియామకంపై హర్షం

మండపేట: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురంధీశ్వరి నియామకంపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ మాట్లాడుతూ పురంధీశ్వరి ఆధ్వర్యంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందన్నారు. పార్టీ నాయకులు మద్దుల సుబ్బారావు, నాళం ఫణి ప్రకాష్, రాజు, రమణ, చుక్కల అప్పారావు తదితరులు హర్షం తెలిపారు.